క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం ప్రాథమిక వైద్యశాలలో మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులు గురువారం ఏఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు సీపీఆర్‌పై (కార్డియో పల్మనరీ రెసిస్‌టేషన్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషిని బతికించడానికి సీపీఆర్ విధానం సంజీవని వంటిదని పేర్కొన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి కుర్చీలు అందజేత

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లిలో ఉన్న చిట్యాల ఐలమ్మ రజక కల్యాణ మండపానికి 100 కుర్చీలను గురువారం ఓ దాత అందజేశారు. మండప కమిటీ కన్వీనర్ వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ రజక కల్యాణ మండపానికి కొల్లిపర మాచమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కొల్లిపర వాసు రూ. 55 వేల విలువైన 100 కుర్చీలను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఓలేటి శ్రీనివాసరావు, శివయ్య, పార్థసారథి, మస్తాన్‌రావు, చెంచయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ డైరెక్టరీ ఆవిష్కరణ



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఎలీమ్ ప్రార్థనా మందిరంలో గురువారం మంగళగిరి నియోజకవర్గ పాస్టర్స్ డైరెక్టరీ పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలతో మంగళగిరి నియోజకవర్గ పాస్టర్ల వివరాలు సేకరించి వారి చర్చిల సమాచారంతో పాటు ఫోన్ నెంబర్లు క్రోడీకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు సీహెచ్ జీవరత్నం, బి.రవిప్రకాష్, పి.తిమోతి, సీహెచ్ డేవిడ్, ఎం.జాన్‌పాల్, సీహెచ్ ఎం.భాస్కరరావు, ఏవీఎస్ మణి, ఎం.జీవరావు, కె.లాల్‌బాన్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి చేయూత



మంగళగిరి టౌన్: అంతర్జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం కావడానికి క్రీడాకారుడికి ఏపీ సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ చేయూతనందించారు. పోటీలకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా మంత్రాలయానికి చెందిన అథ్లెటిక్ క్రీడాకారుడు (రన్నింగ్) మొగలి వెంకటర్రామిరెడ్డికి గురువారం చినకాకానిలోని ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ దేశం తరఫున ప్రపంచ యూ20 అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లు 2026 (యుఎస్ఎ), ఆసియా యూ20 అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లు 2026 (సౌత్ కొరియా) పరుగు పోటీలలో పాల్గొనడానికి వెంకట్‌రామిరెడ్డి ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. సమాజం ఇలాంటి ప్రతిభావంతులకు అండగా నిలవాలని కోరారు.

ఎస్వీయూ ప్రొఫెసర్‌కు అరుదైన అవకాశం



తిరుపతి సిటీ: ఎస్వీయూ ఫిజిక్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ విజయభాస్కర్‌రావుకు అరుదైన అవకాశం లభించింది. ఇప్పటికే ఆయన ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఎస్వీయూలో ఇలాంటి పదవులు చేపట్టిన వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఆయన్ని అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

చెక్కులు అందజేత

మంగళగిరి టౌన్: సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కార్యాలయంలో గురువారం అందజేశారు. గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.4,35,333 విలువైన చెక్కులు అందజేశారు.

పరిశుభ్రతపై శిక్షణ

మేడికొండూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై శిక్షణ జరిగింది. జి.హరిబాబు, పంచాయతీ కార్యదర్శి, తాడిశెట్టి వెంకట్రావు, డిజిటల్ అసిస్టెంట్ ప్రొజెక్టర్ ద్వారా క్లీన్ అండ్ గ్రీన్ అంశంపై శిక్షణ ఇచ్చారు. క్లీన్ అండ్ గ్రీన్‌తో ఉపయోగాలు తెలియచేసి, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.డేవిడ్ ప్రభాకర్, పి.పూర్ణ శంకరరావు పాల్గొన్నారు.

పీపీపీతో వైద్య విద్య భారం

- మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
- ఎమ్మెల్సీ మురుగుడు, మంగళగిరి సమన్వయకర్త డీవీఆర్



మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి టౌన్: నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీపీపీ విధానం తీసుకువస్తే పేద, మధ్యతరగతి వర్గాల వారికి వైద్యవిద్య అభ్యసించడం భారమవుతుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని ఆత్మకూరు బైపాస్ వెంట ఉన్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య అధ్యక్షతన మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ విభాగ కమిటీల కార్యకర్తలతో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగుడు, డీవీఆర్ మాట్లాడుతూ పేదలు వైద్యవిద్యను అభ్యసించడానికి, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో తేవడానికి గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేయించారని తెలిపారు. అందులో భాగంగా పలు కళాశాలలను పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చారన్నారు.

చేతులెత్తేసిన కూటమి

మిగిలినవి నిర్మాణం పూర్తి చేయాల్సిన కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. నిర్వహణ కష్టమంటూ పీపీపీ విధానం తీసుకురావడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు నాణ్యమైన వైద్యం అందకుండా పోతుందని, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు లభించకుండా పోతాయన్నారు.



సమావేశంలో పాల్గొన్న దుగ్గిరాల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ప్రచారానికి మాత్రం రూ.వేల కోట్లు

5 వేల కోట్లు ఖర్చుచేస్తే అన్ని మెడికల్ కాలేజీలు పూర్తయ్యే అవకాశముందని, కాలేజీలకు ఖర్చు పెట్టడానికి నిధులు లేవంటున్న ప్రభుత్వం, గోరంత చేసి కొండంత చేశామని చెప్పుకునేందుకు ప్రచారానికి వేలకోట్లు ఖర్చుచేస్తోందని విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ప్రభుత్వ వైద్యకళాశాలలు వెళ్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దుగ్గిరాల మండల నాయకులు చిలువూరు సిలోమినా, ధనుంజయరావు, రత్నం, కూచిపూడి సురేష్, సుభాని, శ్రీనివాసరెడ్డి, బుజ్జి, బాజి, జార్జ్, జానిబాషా, సంసోనమ్మ, నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదన్‌మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కోటి సంతకాలు' విజయవంతం చేయండి



నాయకులు, కార్యకర్తలకు కరపత్రాలు అందజేస్తున్న బాల వజ్రబాబు(డైమండ్)

వైఎస్సార్ సీపీ తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్)

తాడికొండ: కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాడికొండ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్) అన్నారు. గుంటూరు మల్లికార్జునపేటలోని పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసి చంద్రబాబు ప్రభుత్వం పేదవాడికి మెడికల్ విద్య, వైద్యం సుదూరం చేసేందుకు కుటిల యత్నాలు చేస్తోందన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణకు సంబంధించిన కిట్‌ను అందజేశారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, తాళ్ళూరి వంశీకృష్ణ, వంగా పోలారెడ్డి, మైనేని నాగమల్లేశ్వరరావు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు బాకి వెంకటస్వామి, షేక్ అజీస్, శ్రీ కాంత్, మల్లంపాటి రాఘవరెడ్డి, గుంటి రఘువరన్, షేక్ బాజీ, రంజిత్, వెంకటేష్, వలపర్ల కల్పన, హేమలతా రెడ్డి, చేవూరి రామ్మోహనరెడ్డి, కొమ్మారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సయ్యద్ సైదు, భిక్షాలు, షేక్ అబ్బాస్, ముత్యాల బాలస్వామి, షేక్ రబ్బాని, బిళ్ళా లూర్థురాజు, కొప్పుల శేషగిరారావు, బెజ్జం రాంబాబు, ఆరేపల్లి జోజి, డీజే శ్రీనివాసరావు, షేక్ జానీ, పుట్టా నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

మంగళగిరి టౌన్: విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని మంగళగిరి మండల విద్యాశాఖ అధికారి బాబు అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని పెద వడ్లపూడి విజేత హైస్కూల్‌లో గురువారం రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించిన విద్యార్థిని పరిశ రాధికకు అభినందన సభ ఏర్పాటు చేశారు. బాబు మాట్లాడుతూ ఇటీవల ఏపీ క్రీడల సమైక్య ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో జరిగిన తైక్వాండో పోటీల్లో విద్యార్థిని రాధిక బంగారు పతకం సాధించడం అభినందనీయమన్నారు. వఅనంతరం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ రాధికకు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో విజేత హైస్కూల్ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా దేవి, తైక్వాండో కోచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలు ఇస్తే భూములు అందజేస్తాం

ఉండవల్లి రైతులు

తాడేపల్లి రూరల్: రాజధాని అభివృద్ధికి మేం అడ్డం కాదని, రాజధాని రాకముందే ఉండవల్లి పొలాలు కోట్ల రూపాయల్లో పలికాయని, దానికి తగ్గట్టు సదుపాయాలు కల్పిస్తే భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉండవల్లి స్పీడ్ యాక్సెస్ రోడ్‌లో పొలాలు కోల్పోయే రైతులు తెలియజేశారు. గురువారం రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద స్పీడ్ యాక్సెస్ రోడ్ కింద పొలాలు పోయే రైతులు కొంతమంది తమ భూములను రోడ్డు వరకు ఇచ్చేందుకు సీఆర్‌డీఏ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 7 నిబంధనలను సీఆర్డీఏ అధికారులు, మంత్రి ముందు ఉంచామని తెలిపారు. వీటి ప్రకారం సీఆర్డీఏ అధికారులు అంగీకరించారని వారు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవతేజ, డెప్యూటీ కమిషనర్ చిన్నికృష్ణ, టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: తుళ్ళూరు మండలం వెంకటపాలెం గ్రామంలో గురువారం రాత్రి అమరావతికి భూములిచ్చిన రైతులతో కమిషనర్ కన్నబాబు సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల రైతులు, జేఏసీ నాయకులు రాజధాని పరిధిలోని తమ సమస్యలు 10 రోజుల్లో పరిష్కరించకపోతే కార్యాచరణ ప్రకటిస్తామని తెలపడంతో దిగివచ్చిన అధికారులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలు విన్నవించారు.

40.25 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన రైతులు

రాజధాని అమరావతి అభివృద్ధికి ఉండవల్లి, పెనుమాక గ్రామాలకు చెందిన 46 మంది రైతులు భూ సమీకరణ పథకం(ల్యాండ్ పూలింగ్ స్కీమ్) కింద స్వచ్ఛందంగా మొత్తం 40.25 ఎకరాలు భూమిని సీఆర్డీఏ అధికారులకు అందజేశారు.

రేపు కేఎల్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు సరికొత్త పరిజ్ఞానం, ఆలోచనలతో శాటిలైట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. కేఎల్‌యూ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 34 మంది విద్యార్థులు రూపొందించిన 3 రకాల శాటిలైట్స్‌ను అక్టోబర్ 18వ తేదీ ఉదయం 5.30 నుంచి 8.00 గంటల మధ్యలో ప్రయోగించనున్నారు. ఈ సందర్భంగా కేఎల్‌యూ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో అంతరిక్ష పరిశోధనలను విజయవంతంగా నిర్వహించి భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో గొప్ప ఖ్యాతిని పొందిందని తెలిపారు. భూమి నుంచి సుమారు 12–13 కి.మీ. ఎత్తులో ఉంటూ 800 కిమీ దూరంలో ప్రయాణిస్తూ వాతావరణంలో వస్తున్న మార్పులను స్ట్రాటోస్పిరిక్ పరిశోధన, టెలిమెట్రి పరీక్ష ఎప్పడికప్పుడు పర్యవేక్షిస్తూ పరిశోధనలు చేయడానికి కెఎల్ శాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని ఆకాశంలోని పంపడానికి అన్నిరకాల అనుమతులు పొందామని తెలిపారు. లాంచ్‌ప్యాండ్‌గా గ్రీన్‌ఫీల్డ్ క్యాంపస్‌లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ విశ్వవిద్యాలయం రెండోసారి చిన్న తరహా ఉపగ్రహాన్ని కేఎల్ శాట్ ద్వారా ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మిషన్ భూమి పర్యావరణం, మన వాతావరణాన్ని సూచిస్తుందన్నారు. ప్రాజెక్ట్‌కు కేఎల్‌ఈఎఫ్ చైర్మన్ కోనేరు సత్యనారాయణ నిధులు సమకూర్చారని తెలిపారు. మిషన్‌కు పూర్వ డైరెక్టర్, చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్‌గా పూర్వ డాక్టర్ కె. శరత్‌కుమార్ వ్యవహరిస్తుండగా, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ప్రొఫెసర్ పూర్వ విద్యార్థుల విభాగ డైరెక్టర్ డాక్టర్ కేసీహెచ్ కావ్య వ్యవహరిస్తున్నారని తెలిపారు.

కార్మిక సమస్యలపై పాలకులు స్పందించాలి

తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని యూనియన్ నాయకులు కె. స్టీవెన్ అన్నారు. గురువారం బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల రిలే దీక్షా శిబిరాన్ని నాయకులు సుబ్బారావు, నాగేశ్వరరావు, ఆశీర్వాదం, సాంబశివరావులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ 317 రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నారన్నారు. కార్మికులు పిచ్చయ్య, నాగేశ్వరరావు, సాంబశివరావు, గురవయ్య, సూర్యప్రకాష్, నవనీతం, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

తాడికొండ: రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో నేడు గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు, అమరావతి ప్రాంత వాసులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

తాళాలు వేసిన ఇంట్లో చోరీ

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని మహానాడు ప్రాంతంలో నివాసముండే ఓ కుటుంబం బంధువుల ఇంటికి వెళ్లగా ఆ ఇంట్లో చోరీ జరిగినట్లు బంధువులు గుర్తించి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం మహానాడు ప్రాంతంలో నివసించే పల్లంట్ల రామచంద్రరావు విశాఖపట్నంలోని తన బంధువుల ఇంటిలో శుభకార్యానికి కుటుంబ సభ్యులతో కలసి వెళ్లారు. తాళాలు వేసిన ఇంటిని గమనించి దొంగలు వాటిని పగలకొట్టారు. సమీపంలో ఉన్న బంధువులు చూసి రామచంద్రరావుకు తెలియజేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించగా, వారు తాడేపల్లి పోలీసులకు తెలిపారు. ఇంట్లో బీరువాను పగలకొట్టి అందులో వున్న కేజీ వెండి, 5 గ్రాముల బంగారం, రూ. 40 వేల నగదు పోయినట్లు రామచంద్రరావు బంధువులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

■ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

మేడికొండూరు: పాలడుగు వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేసేందుకు గురువారం ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం నిర్వహించింది. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.మనోజ్, మార్కాపురం వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు లోకేశ్వరి, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీ మురళి, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

■ తక్కువ ఖర్చుతో ఇంటి వద్దే పోషకాహారం

తాడికొండ: తక్కువ ఖర్చుతో అధిక కేలరీలు కలిగిన పౌష్టికాహారాన్ని ఇంటివద్దే పొందవచ్చని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం హోం సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.నిర్మలాదేవి, డాక్టర్ కె.లక్ష్మి అన్నారు. తాడికొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సీడీపీవో అనురాధ అధ్యక్షతన సమావేశం జరిగింది. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వెంకట్, ప్రభాకర్, ప్రొఫెసర్లు డాక్టర్ దివ్య ప్రసన్న కుమారి, డాక్టర్ డి.శారద తదితరులు పాల్గొన్నారు.

■ ఆటోక్యాడ్‌పై ముగిసిన శిక్షణ


తాడికొండ: చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో 3 రోజుల పాటు ఆటోక్యాడ్‌పై శిక్షణ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు తెలిపారు. శిక్షణలోసాంకేతిక, డిజైన్ నైపుణ్యాలు పెంపొందించేందుకు, సివిల్ రంగంలో అత్యంత ఉపయుక్తమైన సాఫ్ట్‌వేర్ ఆటోక్యాడ్‌పై తర్ఫీదు అందించామన్నారు. కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎస్.శ్రీకాంత్ డీన్‌లు డాక్టర్ వీవీ సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

■ పెండింగ్ జీతాలు చెల్లించండి



తాడేపల్లి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. గురువారం తాడేపల్లి తహసీల్దార్ డి. సీతారామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ నాలుగు నెలలుగా జీతాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.
ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేలను నాలుగునెలలుగా చెల్లించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల ఇక్కట్లు తొలగించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల శానిటరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు వలపర్ల మరియమ్మ, మేరి ప్రమీల, కార్మికులు మార్తమ్మ, లక్ష్మి, అమీర్, సుధారాణి, ఈశ్వరమ్మ, సుధ, శోభారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ వివిధ విభాగాలకు కమిటీలు



మంగళగిరి టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ మండల వివిధ విభాగాల బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులు, వివిధ హోదాలకు నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. మంగళగిరి మండల కమిటీ బూత్ అధ్యక్షులుగా మండేపూడి నాగరాజు, తాడేపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులుగా కొండూరు నాగరాజు, తాడేపల్లి అధ్యక్షులుగా తిరుమలరెడ్డి, దుగ్గిరాల అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ సలామ్‌ను నియమించారు.

తాడేపల్లి మండల ఎస్సీ సెల్ కమిటీ

అధ్యక్షులుగా సంకురు మరియబాబు, ఉపాధ్యక్షులుగా చంద్రారావు, కోటయ్య, జనరల్ సెక్రటరీలుగా వంశీ, రాంబాబు, రమేష్, సెక్రటరీలుగా పృధ్వీరాజ్, విజయ్‌కుమార్, సతీష్, కుమార్, జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి. ప్రేమ్‌కుమార్, కోటిబాబు, కాసులు, మోషే, రాజేష్‌బాబు, కె. సుబ్బారావు, ఎం. ప్రేమ్‌కుమార్, ఎ. సుబ్బారావు, ప్రభుదాస్‌ను నియమించారు.

బీసీ సెల్

అధ్యక్షులుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా భవానీ గోపీచంద్, హరిప్రసాదరావు, జనరల్ సెక్రటరీలుగా శ్రీను, భార్గవ్, సాయి, సెక్రటరీలుగా ప్రభుదాస్, వెంకటేశ్వర్లు, దుర్గారావు, రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వై. గోపి, వి. గోపి, ముస్తఫా, లోహిత్ గణేష్, కాలాచంద్, సుధీర్ నియమితులయ్యారు.

ఎస్టీ సెల్ కమిటీ

అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు నాయక్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ నాయక్, రాములు నాయక్, జనరల్ సెక్రటరీలుగా వంశీకృష్ణ, కోటేశ్వరరావు, బాలాజీ నాయక్, సెక్రటరీలుగా రవీంద్ర నాయక్, కోట నాయక్, మోహనరావు నాయక్, నాగేశ్వరరావు నాయక్, ఫణీంద్రకుమార్ నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాంబాబు నాయక్, శ్రీనివాస్‌నాయక్, శ్రీను, నాగరాజు, ఏడుకొండలు, గోపి నాయక్, సందీప్‌నాయక్, వెంకటేశ్వరరావు నాయక్, శ్రీనివాసరావు నాయక్‌ను నియమించారు.

దుగ్గిరాల మండల మైనార్టీ సెల్

అధ్యక్షులుగా అబ్దుల్ నజీర్, ఉపాధ్యక్షులుగా షేక్ నాగూర్, మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీలుగా సయ్యద్ జాన్ పీరా, షేక్ షారిఫ్, మొహమ్మద్ సుభాని, సెక్రటరీలుగా మునీర్, మొహమ్మద్ యూసఫ్, షేక్ సుభాని, అబ్దుల్ సలామ్‌ను నియమించారు.

మంగళగిరి టౌన్ స్టూడెంట్ వింగ్

అధ్యక్షులుగా కర్రి ప్రదీప్, ఉపాధ్యక్షులుగా దేవేందర్ రెడ్డి, షేక్‌ఫయాజ్ బాషా, జనరల్ సెక్రటరీలుగా మార్కండేయులు, వడ్డే రవిచంద్ర, దేశమాల అనీల్, మనోజ్, సెక్రటరీలుగా ఆదిశేషు, సమీర్, విక్కీ, బాలు, విజయ్, రవితేజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మహేష్, వరుణ్‌కుమార్, అబ్దుల్లా, అరుణ్‌కుమార్ నియమితులయ్యారు.

మండల సోషల్ మీడియా వింగ్

అధ్యక్షులుగా శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా సునీల్ బాబు, శ్రీకాంత్ నాయక్, జనరల్ సెక్రటరీలుగా కల్యాణ్, సుభాష్, రాజేష్, అజయ్, సెక్రటరీలుగా కె. శ్రీకాంత్, బుజ్జిబాబు, శివసాయిరెడ్డి, ఇర్మియా, ఉమా మహేశ్వరరావు, ఎస్. కిరణ్, నల్లూరి ఆకుల, పి. కల్యాణ్, సీహెచ్ రవి, సూర్యతేజ, సతీష్, దేవరాజు, టి. రాజులు నియమితులయ్యారు.
మంగళగిరి టౌన్ యూత్‌వింగ్ కమిటి సెక్రటరీగా షేక్ జాఫర్ హుస్సేన్, మంగళగిరి మండల మహిళా విభాగం కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా దొడ్డ అనిత, మంగళగిరి టౌన్ ఎస్సీ సెల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్గా కూరగంటి హరీష్‌లు నియమితులయ్యారు.

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణ అస్తవ్యస్తం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు

మంగళగిరి టౌన్: బాలబాలిక సంక్షేమానికి, విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు జరుగుతున్నా అవినీతి, అసమర్థ పాలన కారణంగా సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ, గురుకుల పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంటున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు విమర్శించారు. మంగళగిరి నగర పరిధిలోని బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ ఇటీవల వెలుగు చూస్తున్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలవడం, కొందరు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దీనిపై బీసీ సంఘాల జిల్లా కమిటీలు సమగ్ర సమాచారం సేకరించి రాష్ట్ర కార్యాలయానికి పంపాలని కోరారు. నేటికీ కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగడం లేదన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో టాయిలెట్లు, తాగునీరు, వాడకం నీరు సదుపాయాలు సరిగా ఉండడం లేదని పేర్కొన్నారు. నిల్వ ఉన్న ఆహారం, కలుషిత నీరు స్వీకరించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలపై పలుమార్లు న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా, మీడియా ఎంత గగ్గోలుపెడుతున్నా అధికారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పర్యవేక్షక కమిటీలు ఉన్నత స్థాయి అధికారులతో, బీసీ శాఖ మంత్రితో, ముఖ్యమంత్రితో చర్చించి సంబంధిత విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరామ్ బాబాజీ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

అండర్-19 బేస్‌బాల్‌లో రావెల జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

తాడికొండ: జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 15న గుంటూరు జిల్లా స్థాయి అండర్- 19 బాలుర సాఫ్ట్‌బాల్, బేస్ బాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారని రావెల జిల్లా పరిషత్ ప్రిన్సిపాల్ అంజలీ దేవీ తెలిపారు. పాఠశాలకు చెందిన కె.నాగరాజు, కె.నవీన్, పి.శోభన్ ఎంపికవడం గర్వకారణమన్నారు. ఎంపికైన



విద్యార్థులను అండర్-19 జిల్లా సెక్రటరీ నరసింహారావు, హెచ్ఎం అంజలీదేవి, పీడీ వై.రాజారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.